మన మీ..
# వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం
01 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

## వాలిడేషన్ యాక్ట్ 2025ను రద్దు చేయాలి.

- పెన్షనర్ల ధర్నా.

**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా పెన్షనర్ల హక్కుల రక్షణ కోసం ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఏ ఐ ఎస్ జీపీఎఫ్ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టిఎ పీఆర్ పిఎ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ధర్నా చౌక్ దగ్గర భారీ ధర్నా నిర్వహించారు. ఎల్ గోపీచంద్ అధ్యక్షతన ధర్నా శిబిరాన్ని ఎస్టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి ప్రారంభించి మాట్లాడారు. పెన్షన్ రివిజన్, పెన్షన్ పెరుగుదల లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లు పేరుతో పార్లమెంటులో చేసిన వ్యాలిడేషన్ యాక్ట్ 2025ను రద్దు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిదవ వేతన సంఘ సిఫార్సులను 1-1-2026 ముందు పెన్షనర్లకు కూడా అమలు చేయాలని, పెన్షన్ కమ్యూటేషన్ రికవరీని 10 సంవత్సరముల 8 నెలలకు తగ్గించాలని, అన్ని రాష్ట్రాలు డి. ఆర్. లను కామన్ గా విడుదల చేయాలని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో వైద్య బీమా సౌకర్యాన్ని పెన్షనర్లకు అందించాలని, బస్సు,రైలు, విమాన చార్జీలలో 50 శాతం రాయితీ కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ



చేయడం నిలిపివేయాలని, ప్రమాదకరమైన నాలుగు కార్మిక నిబంధనల లేబర్ కోడ్లు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 6 డీఏ లను విడుదల చేయాలని, పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని మెరుగైన ఫిట్ మెంట్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను కార్పొరేట్ ఆసుపత్రిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2024 తర్వాత రిటైర్ అయిన వారి బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ ధర్నా శిబిరంలో టీజీఈజేఏసి ఖమ్మం జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తాళ్లూరి శ్రీకాంత్, టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణశీ నాగేశ్వరావు, వి మల్లికార్జునరావు, టి.ఎన్ రావు, పి ఝాన్సీ కుమారి, యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నాగేశ్వరరావు




మాట్లాడారు. అనంతరం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిశీచి, దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల్ని ప్రధానమంత్రికి పంపమని కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150 మంది పెన్షనర్లతో పాటు శ్రీరాములు, వై.రవికుమార్, మాధవరావు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, చావ చిట్టెమ్మ, రాములమ్మ, భారతి, లలిత కుమారి, శైలజ,భాస్కర్ రెడ్డి, రామయ్య, వి.ఎస్. రావు, కె.వి.రామారావు, ఎం నరసింహారావు, మోహన్, ఎం. గణపతి, స్వామి, రాజేంద్రప్రసాద్,శివనారాయణ, అంజయ్య, కే వెంకటేశ్వర్లు రామకృష్ణ ఆర్. ప్రకాశరావు,ఏసోబు, వీరభద్రం కృష్ణమూర్తి, ఉమేష్, శర్మ, కోటేశ్వరావు, వెంకటేశ్వరావు, రాజేశ్వరరావు విజయ్ కుమార్ రమేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.





- డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి.
- 25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి.
- వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం-6, 1,172 ఫారం-7 దరఖాస్తులు, 9,087 ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి.వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు, 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులుఫారం-18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు జిల్లాలోని ప్రతి డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు బీఎల్ఏలు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

ఓటర్ జాబితా నమోదు నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు.ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు, ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు, జి. సూర్యనారాయణ, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్, పేషంట్ కేర్ , సెక్యూరిటీ, సూపర్వైజర్లలకు ఉద్యోగ భద్రత,కనీస వేతనం ఇవ్వాలి.

- తెలంగాణ రాష్ట్ర ఎస్ పి ఎస్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ డిమాండ్.



**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర ఎస్ పి ఎస్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కొర్రి సైదయ్య, చిన్న బొస్క నరేష్ ల సారథంలో ఖమ్మం తిరుమలపాలెం లో ప్రస్తుతం 50 పడకలు ఉన్నటువంటి శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్లను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అక్కడ జీతాలు మరియు విధి నిర్వహణ లోపాలను ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిశ జగదీష్ అడిగి తెలుసుకుని వారికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ పి ఎస్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎస్ మెడికల్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు మాతకి అనిల్ కుమార్,ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కోటమర్తి వెంకన్న, అనగానే ఉదయ్ కుమార్, బోనాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ.





**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026లో నారాయణ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అక్షర గోకుల, రుషిత, జైత్ర యాదవ్,కార్తీక్ నందన్,గోల్డ్ మెడల్ జ్ఞాన శ్రీ, రిషిత,భవిష్, విశాంత్ , కృష్ణ సాయి , సత్య సందేశ్ సిల్వర్ మెడల్స్ సాధించారు. సెప్టెంబర్ 27న హన్మకొండ జిల్లా కాజీపేటలోని ఏ.జి.ఆర్ గార్డెన్స్ భట్టుపల్లి వద్ద నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో వివిధ కరాటే విభాగాల్లో విద్యార్థులు పాల్గొని పతకాలు సాధించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారుల మధ్య పోటీ పడి ఈ ఘనత సాధించడం పట్ల ఖమ్మం నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థులనుఅభినందించారు.విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన సహకారం అందిస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జీ. నవీన్ కుమార్, కరాటే మాస్టర్ ఉపేందర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**ఇల్లందు సెప్టెంబర్ 30 మీ వార్త:** న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో దళిత ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర దళిత, ఆదివాసీ నేతల బృందంతో కలిసి ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## పదవి విరమణ పొందుతున్న జె వి ఆర్ ఓసి ఎలక్ట్రిషన్ వేణు సుధాకర్ రెడ్డి, ఘనంగా సన్మానిచ్చిన ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.



**సత్తుపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి ఏరియా లోని జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ లో జె వి ఆర్ ఓసి పిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు హాజరయ్యారు. బద్రి పిల్లర్ గా కంపెనీలో అపాయింట్ 27 సంవత్సరాలు సుదీర్ఘకాలంలో ఎలక్ట్రిషన్ గా, పదోన్నతి పొంది పదవి విరమణ పొందుతున్న వేణు సుధాకర్ రెడ్డిని శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు కంపెనీలో చేసిన క్రమశిక్షణ నిబద్ధత పనిచేశారని వారి పూర్తి సర్వీసులో ఎటువంటి రీమార్క్స్ లేవని వారికి ఉత్తమ అవార్డు వచ్చిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి యొక్క పిల్లలు కూడా మంచి ఉన్నత స్థానంలో స్థిరపడ్డారని. వారు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని వారి యొక్క శేష జీవితం సంతోషంగా ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జాయింట్ జెనెరల్ సెక్రటరీ కాంత్ కుమార్, బ్రాంచ్ సెక్రెటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అప్సర్ పాషా, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ జగదీష్ మరాటి,ఐవిరెడ్డి,రాంచందర్, కిషన్, రావు, చంద్రశేఖర్, షరీఫ్, గౌస్, రాము, లింగమూర్తి, గాలి వెంకటేశ్వర్లు, జనగామ శ్రీను, రమేష్, అశోక్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్( ఈ యు ) కూటమిని గెలిపించండి: కంచర్ల జమలయ్యలి



**ఇల్లందు సెప్టెంబర్ 30 మీ వార్త:** ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆర్టీసీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడిన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

ఈ సందర్భంగా స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆర్టీసీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మెడలు వంచి కార్మికుల హక్కుల కొరకు పోరాడే సంఘం ఎంప్లాయిస్ యూనియన్ (ఈ యు) మాత్రమేనని , సంపూర్ణ ఉద్యోగ భద్రత, మాస్టర్ పే స్కేల్ అధిక పనిగంటల విముక్తి అంశాల పై రాజ్యం పై రాజీ లేని పోరాటం చేసేది ఈ యు మాత్రమే అని కార్మిక సోదరులు గతంలో ఆర్టీసీ లో జరిగిన కార్మిక శక్తుల కుట్ర రాజకీయాలను, కార్మిక హక్కులు హరించే ద్వంద రాజకీయ ధోరణి సమాధి చేసి కార్మికుల గొంతు అయినటువంటి ఈదురు వెంకన్న గారి బస్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి కార్మిక హక్కులను సాధించాలని వారు తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనిచివేసే ధోరణిని ఎండగట్టి కార్మికుల పక్షాన నిలబడే సంఘానికి ప్రశ్నించే గొంతుకు చేయూతనివ్వాలని తద్వారానే కార్మికులు వారి సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి సత్యనారాయణ మరియు ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు ఎస్ వి క్రాంతి, డిపో కార్యదర్శి యల్లేశ్వర రావు ,డిపో కోశాధికారి అక్కమ్మ ,జిల్లా నాయకులు ఠాకూర్,డిపో నాయకులు సైదులు,కిరణ్, సిపిఐ ఇల్లందు మండల నాయకులు ఎస్.కె .వలి, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న పోరాటాలను తీవ్రతరం చేయండి.





**- ఏ ఐ కె ఎమ్ ఎస్ సంస్థను సంఘటిత పరిచి మరింత విస్తరింప చేయాలి.**

**- జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్.**

**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** అఖిల భారత రైతు కూలీ సంఘం 4వ జాతీయ మహాసభలు నేడు ఖమ్మంలో ప్రారంభమయ్యాయి. గత జాతీయ మహాసభల నుంచి నేటి వరకు సంఘం నిర్వహించిన కార్యక్రమాలు, చేపట్టిన పోరాటాలు, సాధించిన విజయాలు, ఎదురైన అనుభవాలను వివరిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్ వివరమైన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.దానిలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం సాగించిన పోరాటాల్లో ఏఐకేఎంఎస్ చురుకైన పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఢిల్లీ సరిహద్దుల్లో, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో సాగిన రైతాంగ ఉద్యమంలో ఏఐకేఎంఎస్ విస్తృతంగా పాల్గొని ఉద్యమాన్ని బలోపేతం చేసిందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రైతాంగ ఉద్యమం సాధించిన విజయాన్ని ఆయన ప్రస్తావించారు.ఈ ఉద్యమం ద్వారా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ సహా అనేక రాష్ట్రాల్లో రైతాంగంతో ఏఐకేఎంఎస్ సంబంధాలు విస్తృతమయ్యాయని, సంస్థకు కొత్త ప్రాంతాల్లో పరిచయాలు ఏర్పడి ఉద్యమ విస్తరణకు మార్గం ఏర్పడిందని తెలిపారు. ఉద్యమ సందర్భంగా ఎదురైన అనుకూల, ప్రతికూల అనుభవాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాటాలకు వాటిని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.భూమి సమస్యపై నిరంతర పోరాటాలు దేశవ్యాప్తంగా భూమి సమస్యపై ఏఐకేఎంఎస్ నిర్వహించిన పోరాటాలను నివేదికలో ప్రధానంగా ప్రస్తావించారు. బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా తదితర రాష్ట్రాల్లో భూమిలేని పేదలు, రైతులు, కౌలు రైతులు, దళితులు, ఆదివాసీల భూమి సమస్యలపై పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటిస్తూ అనేక రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో రైతాంగాన్ని, భూమిపై ఆధారపడిన ప్రజలను సమీకరించి పోరాడినట్లు కొన్ని విజయాలు సాధించినట్లు ఇది కిలో పేర్కొన్నారు. భూస్వాములు భూకబ్జా, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియాలకు వ్యతిరేకంగా కూడా ఉత్తర ప్రదేశ్ పంజాబ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లో పోరాటాలు సాగినట్లు నివేదికలో పేర్కొన్నారు. పంజాబ్ లో దళితులకు భూమి సాధించేందుకు నిర్వహించిన పోరాటాలను, పోలీసుల నిర్బంధాన్ని, వందలకొద్దీ మూడు నెలలు జైల్లో గడిపిన విషయాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఆదివాసీ ప్రాంతాల్లో కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్న భూసేకరణ, అడవుల ఆక్రమణ, సహజ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా ఏఐకేఎంఎస్ వివిధ ప్రజా ఉద్యమాలతో కలిసి పనిచేసిందని డాక్టర్ ఆశిష్ మిట్టల్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఆదివాసీలను విస్తృతంగా సమీకరించి సహజ వనరుల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ ప్రాంతాల్లో స్థానిక సమస్యలను గుర్తించి వాటి ఆధారంగా దీర్ఘకాలిక ఉద్యమాలను నిర్మించాలని సూచించారు.ఎం ఎస్ పి కోసం పోరాటం రైతుల పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలనే డిమాండ్‌తో దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల్లో ఏఐకేఎంఎస్ క్రియాశీలంగా పాల్గొన్నదని నివేదికలో పేర్కొన్నారు. రైతుల ఉత్పత్తికి గిట్టుబాటు ధర, రుణభారం నుంచి విముక్తి, రైతుల జీవన భద్రత వంటి అంశాలను భవిష్యత్ పోరాటాల్లో మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఎంజైనరేగా స్థానంలో వీబీ జిఆర్ఏఎంజి కు వ్యతిరేకంగా ఉద్యమం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను బలహీనపరిచి, దాని స్థానంలో వీబి జిఆర్ఏఎంజి వంటి కొత్త విధానాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ ఐకమ్స్ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉద్యమాలు నిర్మించిందని డాక్టర్ సతీష్ మిట్టల్ తెలిపారు.గ్రామీణ పేదలకు ఉపాధి హామీ, కూలీలకు పని దినాలు, వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలపై గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.సంస్థాగత బలోపేతమే ముందున్న ప్రధాన కర్తవ్యం గత కాలంలో జరిగిన పోరాటాల విజయాలను సమీక్షించుకోవడంతో పాటు, వాటి నుంచి సంస్థాగత నిర్మాణానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవాలని జాతీయ ప్రధాన కార్యదర్శి సూచించారు.సంఘ నిర్మాణాన్ని బలోపేతంచేయండి సభ్యత్వాన్ని గణనీయంగా పెంచడం, ప్రతి గ్రామంలో సంఘాన్ని నిర్మించడం, మండల, జిల్లా స్థాయిల్లో కమిటీలను బలోపేతం చేయడం, రాష్ట్ర కమిటీలను మరింత క్రియాశీలంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రాధాన్యమైన కర్తవ్యాలని తెలిపారు.రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు, దళితులు, ఆదివాసీలు, గ్రామీణ పేదల వాస్తవ సమస్యలను గుర్తించి వాటిపై నిరంతర పోరాటాలు నిర్వహించడం ద్వారానే సంఘాన్ని విస్తృత ప్రజా సంస్థగా బలోపేతం చేయగలమని నివేదిక స్పష్టం చేసింది.గత పోరాటాల అనుభవాలను సమీక్షించుకొని, కొత్త ప్రాంతాలకు విస్తరిస్తూ,నిర్మించడమే నాల్గవ జాతీయ మహాసభల ముందున్న ప్రధాన లక్ష్యమని డాక్టర్ ఆశిష్ మిట్టల్ పేర్కొన్నారు.ఈ సమావేశానికి అధ్యక్ష వర్గంగా వేములపల్లి వెంకటరామయ్య, సుశాంత్ జై, చలపతిరావు, రవీందర్ సింగ్ తదితరులు వ్యవహరించారు.

# లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి.





**- లేఔట్ దరఖాస్తులపై సంయుక్త తనిఖీ నివేదికలను అక్టోబర్ 15లోగా సమర్పించాలి.**

**- జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు, ఎన్ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ సమావేశం అనంతరం అనుమతులు మంజూరైనప్పటికీ కొంతమంది దరఖాస్తుదారులు ఆన్లైన్‌లో అనుమతులు మంజూరు కాలేదని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ఇకపై లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన, సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్.బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను పరిశీలించి అవసరమైన ఎన్ఓసీలు, నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్.బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు. లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు, నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు.అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే సంయుక్త పరిశీలన అవసరమైన లేఔట్లకు సంబంధించిన జాయింట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను అక్టోబర్ 15వ తేదీలోగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి కుటుంబానికి గ్రామీణ వైద్యుల ఆర్థిక సహాయం

**కారేపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు పుల్లారావు కుటుంబానికి గ్రామీణ వైద్యులు ఆర్థిక సాయం అందించారు. పెద్దమండవలో బుధవారం నిర్వహించిన సంస్మరణ సభలో పుల్లారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం సింగరేణి మండల అధ్యక్షుడు గండమల వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిలువేరు రమేష్ మాట్లాడుతూ పుల్లారావు మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు వి.వెంకటేశ్వర్లు,సతీష్,వేణు, లక్ష్మీనారాయణ, బాబురావు, రఫీ, ఉపేందర్,లక్ష్మణ్, రాజేష్, నరేష్, మోహన్‌రావు, మంగ్య,డి.రాజు,బి.రాజు, నాగచారి, సుమంత్, గిరిబాబు, బాబూలాల్,సర్దార్ నాగేందర్, కృష్ణ, కే.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి.

- బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై సీపీఎం నిరసన ర్యాలీ.

**సత్తుపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లిలోని పాత సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మొరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సి ఉందన్నారు. అయితే ప్రస్తుత పరిణామాలు ఎన్నికల సంఘం నిర్ణయాలపై పలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు.
జ్ఞానేష్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల నుంచి వస్తున్న నేపథ్యంలో, ఆయన పదవిలో కొనసాగడం సరికాదని వారు అన్నారు. ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీల పట్ల సమాన దూరం పాటిస్తూ, స్వతంత్రంగా మరియు పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల సవరణ, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి వ్యక్తమవుతున్న అభ్యంతరాలు, వివాదాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగించే విధంగా ఎన్నికల సంఘం తన నిర్ణయాలు, చర్యలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్‌లో ప్రస్తుతం ౫×=–2026కు సంబంధించిన ఓటర్ల సేవలు అందుబాటులో ఉన్నాయి.




"ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి. ఎన్నికల సంఘం స్వతంత్రతను పరిరక్షించాలి. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి" అంటూ సీపీఎం నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, పార్టీ నాయకులు రావుల రాజబాబు, శీలం కరుణ, చావా రమేష్, చప్పిడి భాస్కర్, ఎస్కే వలి, సైదా, ఎస్కే భాష, వెంకటేశ్వరరావు, జిలాని, రఫీ, నబీ తదితరులు పాల్గొన్నారు.

# పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును పరిశీలించిన ఏఐటీయూసీ నేతలు.





**ఇల్లందు సెప్టెంబర్ 30 మీ వార్త:** నూతనంగా ప్రారంభం కానున్న పూసపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ పర్యటించారు. ఈ పర్యటనలో సింగరేణి జేకేఓసీపీ రక్షణ అధికారి ఏజీ శివప్రసాద్ ఓపెన్ కాస్ట్ పనులను వారికి వివరించారు.
అనంతరం నూతన ఓసీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సబ్‌స్టేషన్ ప్రాంతం, క్రషర్ల నిర్మాణ స్థలం, ఓబీ (ఓవర్‌బర్డెన్) తొలగింపు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని, ఉద్యోగాలను వెంటనే అమలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అలాగే నూతన ఓసీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. పూసపల్లి నూతన ఓసీ ఇల్లందు ఏరియా అభివృద్ధికి దోహదపడుతుందని, కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, బ్రాంచ్ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సీపీఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగులోత్ కృష్ణ, ఐటీయూసీ కార్యదర్శులు వి. జయరాజ్, దాట్ల వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ ఉప సర్పంచ్ షేక్ ఖాసీం, వార్డు మెంబర్ బాషాపాక రవి, ఇబ్రహీం, సైదారెడ్డి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత భవిష్యత్‌కు బాటలు.

- విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి: ఆశాలత

**చర్ల సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** విద్యార్థులు ఇతర వ్యాపకాలపై దృష్టి మళ్లించకుండా చదువుపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. దుమ్ముగూడెం మండలం డి.కొత్తగూడెం గ్రామానికి చెందిన వనవాసీ ఆచార్యుడు కారం శేఖర్ సోదరుడు కారం రమేష్ రజనీ దంపతుల కుమార్తె కారం శ్లేష్ట శ్రేతశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయానికి 50 కిలోల బియ్యం, విద్యార్థులకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆశాలత మాట్లాడుతూ మారుమూల అటవీ ప్రాంత గ్రామాలకు చెందిన నిరుపేద ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థి నిలయాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్నారని, తమ ప్రతిభను చదువుల్లో ప్రదర్శించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యపై మనస్సును కేంద్రీకరించడం ద్వారా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవచ్చని సూచించారు. విద్యతో అనేక మంది జీవితాలు మారాయని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. దాతలు అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మంచిగా చదివి తల్లిదండ్రులు, విద్యాసంస్థతో పాటు తమ ప్రాంతానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.
గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో అనేక విద్యార్థి నిలయాలు నిర్వహిస్తున్నట్లు ఆశాలత తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం పొందకుండా కేవలం దాతల సహకారంతోనే విద్యార్థి నిలయాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కారం శేఖర్, నిలయ ప్రముఖ్ సంతోష్, సహ ప్రముఖ్ ముఖేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 5 కలెక్టరేట్ ముట్టడి ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలవిష్కరణ.

**భద్రాచలం సెప్టెంబర్ 30 మన మీ వార్త:** భద్రాచలం ఆదివాసి యువతీ యువకులతో సెప్టెంబర్ 5వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్తు. రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ. ఆదివాసీ సంక్షేమ పరిషత్తు జిల్లా అధ్యక్షులు సొందె మల్లు దొర. ఆధ్వర్యంలో కరపత్రాలవిష్కరణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో విద్యా వైద్య ఉపాధి ఉద్యోగ రంగాల్లో తీవ్ర నష్టం జరుగుతుందని అలాగే ఈ ప్రాంతంలో ఉన్నటువంటి బ్రిటిష్ చట్టాలను పార్లమెంటు చట్టాలను ఈ పాలక ప్రభుత్వాలు ఇసుమంతైనా పరిగణలోకి తీసుకోకుండా. వన్ వే లో చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతూ షెడ్యూల్ ప్రాంతాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు పను తున్నారని ఆరోపించారు.
షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసి మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అసమర్థత ప్రభుత్వాల వలన ఆదివాసి మహిళలకు రక్షణ కరువైందని మొన్న జరిగిన ఉఇక శిరీష అత్యంత కిరాతకంగా అత్యాకాండకు రాష్ట్ర ప్రభుత్వం గానీ ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ మరియు ట్రైబల్ మినిస్టర్ ఇప్పటివరకు ఆ యొక్క హాస్పటల్ ను సందర్శించి లోటుపాట్లను పరిశించలేదని తీవ్రంగా దుయ్యబట్టారు. ఆదివాసీల భవిష్యత్తు బాగుపడాలంటే ఆదివాసి యువత జంజీ తరహాలో ఉద్యమ కెరటాలుగా ముందుండిని పోరాడాలని పిలుపునిచ్చారు ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న ఆదివాసి యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.




## తేగడలో ఘనంగా భక్తిశ్రద్ధలతో ముగిసిన నవరాత్రి వేడుకలు సందర్భంగామహా అన్నప్రసాదం.

**చర్ల సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి వేడుకలు ఘనంగా ముగిశాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, భక్తులు, దాతల సహకారంతో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి పూజలు, ప్రత్యేక నైవేద్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. గ్రామస్తులు, దాతలు తమవంతు సహకారం అందించడంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేగడ గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది. నవరాత్రి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్తులు, దాతలు, భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం స్వామివారి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్న ఆలయ కమిటీని గ్రామ పెద్దలు, భక్తులు అభినందించారు.



## గృహ విద్యుత్ వినియోగదారులందరికీ "సూర్య--సేతు" కార్యక్రమం.

**భద్రాచలం సెప్టెంబర్ 30 మన మీ వార్త:** పీఎం సూర్య ఘర్ -- ఉచిత మూల్జి పథకం పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సబ్సిడీ, సౌర విద్యుత్ ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు భద్రాచలం డివిజన్ పరిధిలో "సూర్య--సేతు" కార్యక్రమం నిర్వహించనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ కె. జీవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ విద్యుత్ వినియోగదారులందరూ పాల్గొని సౌర విద్యుత్ ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యాలు తదితర వివరాలను తెలుసుకోవచ్చు. కార్యక్రమంలో సోలార్ వెండర్లు మరియు బ్యాంకు లీడ్ మేనేజర్లు పాల్గొని వినియోగదారులకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందిస్తారు. అర్హత కలిగిన వినియోగదారులకు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది. కావున గృహ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజనీర్ కోరారు.




కార్యక్రమ తేదీలు మరియు ప్రదేశాలు.
1వ తేదీ: భద్రాచలం డివిజన్ కార్యాలయం, భద్రాచలం.
2వ తేదీ: భద్రాచలం డివిజన్ కార్యాలయం, భద్రాచలం.
3వ తేదీ: మణుగూరు సబ్‌స్టేషన్ ప్రాంగణం
సమయం: ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు.
గృహ వినియోగదారులకు ప్రభుత్వ సబ్సిడీ
1 kw సౌర విద్యుత్ వ్యవస్థకు -- రూ.30,000 వరకు
2 kw సౌర విద్యుత్ వ్యవస్థకు -- రూ.60,000 వరకు
3 kw మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి -- గరిష్టంగా రూ.78,000 వరకుఎసబ్సిడీ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన వినియోగదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయబడుతుంది.
సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లును తగ్గించుకోవడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చు. కావున భద్రాచలం డివిజన్ పరిధిలోని గృహ విద్యుత్ వినియోగదారులందరూ పై తేదీలలో నిర్వహించే కార్యక్రమాలకు హాజరై, సోలార్ పథకం వివరాలను తెలుసుకుని, స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజనీర్ కె. జీవన్ కుమార్ కోరారు.
మరిన్ని వివరాలకు:
TGNPDCLహెల్ప్‌లైన్: 1912
TGREDCOహెల్ప్‌డెస్క్: 6304903919

# సత్తుపల్లి విద్యాలయంలో ఘనంగా విద్యార్థి నాయకుల పదవి ప్రమాణ స్వీకార వేడుక.







**సత్తుపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి విద్యాలయం శ్రీ చైతన్య టెక్నో కరికులం ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థి నాయకుల పదవి ప్రమాణ స్వీకార వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఆర్టీఓ అధికారి రాజశేఖర్ రెడ్డి హాజరై, నూతనంగా ఎంపికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవరచుకుంటే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్‌గా గౌతమ్, హెడ్ గర్ల్‌గా అమూల్య, డిప్యూటీ హెడ్ బాయ్‌గా హరిచరణ్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా రక్షిత, సీసీఏ కెప్టెన్‌గా శ్రీలాస్య, స్పోర్ట్స్ కెప్టెన్‌గా పార్థశ్రీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే కింగ్స్, రాయల్స్, ఫారోస్, సీజర్స్ హౌస్‌లకు ఎంపికైన కెప్టెన్లు, డిప్యూటీ కెప్టెన్లు సైతం తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగరాజు డీన్ నాగార్జున, వైస్ ప్రిన్సిపాల్ అజిత, పీఈటీ రాజేష్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- నమోదు లేకుంటే ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండదు
- ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- కారేపల్లి లో ఎరువుల దుకాణాల్లో ఏడీఏ కరుణశ్రీ ఆకస్మిక తనిఖీలు

**కారేపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,నమోదు చేసుకోని రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ వ్యవసాయ పథకాలకు అర్హులు కారని వ్యవసాయ శాఖ వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ తెలిపారుసింగరేణి మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో బుధవారం ఏ డి ఏ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు,స్టాక్ రిజిస్టర్లు,విక్రయ వివరాలను పరిశీలించారు. ఎరువుల గోదాములను తనిఖీ చేసి రికార్డుల్లో చూపుతున్న నిల్వలకు,గోదాముల్లో ఉన్న నిల్వలకు సరిపోలుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే పురుగుమందుల గడువు తేదీలు,వాటి నిల్వ,విక్రయాలకు సంబంధించిన వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు



ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రవేశపెట్టే వివిధ పథకాలు,ప్రయోజనాలను పొందేందుకు అర్హత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల రైతులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. మండలంలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని నిబంధనల ప్రకారం యూరియాను పొందాలని సూచించారు. ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరాలకు అనుగుణంగా సరఫరా జరిగేలా వ్యవసాయ శాఖ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ఎరువుల వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. నిర్ణీత ధర కంటే ఒక్క రూపాయి అధికంగా వసూలు చేసినా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులపై విచారణ జరిపి,నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత దుకాణదారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు,పురుగుమందుల విక్రయాల్లో దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని,స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు,పురుగుమందులు అందేలా తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో సింగరేణి మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్‌కుమార్,ఏఈఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

- ఖమ్మం లో ఐటీడీఏ లేక గిరిజనులకు అన్యాయం
- యూరియా యాప్‌ను తొలగించి రైతులందరికీ ఎరువులు అందించాలి

**కామేపల్లి,సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** ఖమ్మం జిల్లా లో గిరిజనులు అధిక సంఖ్యలో నివసిస్తున్నప్పటికీ వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ అన్నారు. ఖమ్మం జిల్లాలో తక్షణమే ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కామేపల్లి మండల కేంద్రంలో బోడ నరేష్ అధ్యక్షతన బుధవారం తెలంగాణ గిరిజన సంఘం మూడో మండల మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూక్య వీరభద్రం, బానోత్ బాలాజీ హాజరై మాట్లాడారు. ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గతంలో అనేకసార్లు అధికారులను కలిసి వినతిపత్రాలు అందించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు ఫలితం లేదని తెలిపారు. అధికారులకు గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేసి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
అలాగే రైతుల పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శిస్తూ, యూరియా యాప్‌ను తక్షణమే తొలగించి రైతులందరికీ అవసరమైనంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 10, 11 తేదీల్లో హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సంఘం మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్రభాగాన నిలిచి గిరిజనుల కోసం పోరాడిన మహానాయకుడు ఠనునాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని కోరారు.
ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు బాదావత్ శ్రీను, జరపల రాంసింగ్, లావుడియా బావు సింగ్, మాలోతు రాంజీ, బానోత్ బాలాజీ, భూక్య ఉపేందర్ నాయక్, కొర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర లో గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించిన సర్పంచ్ అచ్చమ్మ, కార్యదర్శి విజయ

**కామేపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామం లో గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ ఆరెం అచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శి విజయ బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించా రు. విధులను బాధ్యతాయు తంగా నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా వారిని సన్మానిం చారు. పంచాయతీ సిబ్బంది అంకితభావంతో చేస్తున్న పనితీరును ఈ సందర్భంగా అభినందించారు.




# గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం పరిసరాల పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బంది కీలకపాత్ర

- గ్రామ సర్పంచ్ కార్యదర్శి.



**కారేపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి:** పంచాయతీలో పరిసరాల పరిశుభ్రత విషయంలో పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు మరువలేని వని రావోజి తండ గ్రామ సర్పంచ్ బాలు నాయక్ పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ అన్నారుస్వచ్ఛతాహి సేవ 2026: కార్యక్రమంలో భాగంగా, బుధవారం. గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న ఎంపీడబ్ల్యూ సిబ్బందిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు పంచాయతీలో వీధులను శుభ్రం చేయడంతో పాటు పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ చేస్తున్న కృషి వెలకట్టలేని దని తెలిపారు.. పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు సహకరిస్తే గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. రహదారి మార్గాలపై చెత్తాచెదారం వెయ్యకుండా ఇంటి ముందుకు పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి పొడి చెత్తను వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేసిన అన్నకు జీవితకాల జైలు..

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ఆర్ సి** ఆర్ సి :నేరకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో ఆస్తి విషయంలో తలెత్తిన వివాదం చివరకు అన్నదమ్ముల మధ్య విషాదానికి దారితీసింది. తన తమ్ముడిని హత్య చేసిన కేసులో నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన నాగరాములు అలియాస్ నాగరాజుకు న్యాయస్థానం జీవితకాల జైలు శిక్ష విధించింది.



తమ్ముడి హత్యకు పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం శిక్ష ఖరారు చేయడంతో ఈ కేసులో న్యాయం జరిగినట్లయింది. ఆస్తి కోసం సొంత తమ్ముడినే హత్య చేయడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలిస్తే.. కుటుంబ ఆస్తి విషయంలో ఏర్పడిన వివాదం తీవ్ర రూపం దాల్చి హత్యకు దారితీసినట్లు తెలుస్తోంది. నిందితుడిపై నమోదైన కేసులో విచారణ అనంతరం న్యాయస్థానం జీవితకాల జైలు శిక్షను విధించింది.
సొంత కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు హింసాత్మక ఘటనలకు దారితీయకుండా సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి ఐసీడీఎస్ సీడీపీవో ఎం.కవిత




**నేలకొండపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త ఆర్ సి :**
ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీవో ఎం.కవిత సూచించారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార వంటకాలను ప్రదర్శించారు.
ఈ సందర్భంగా సీడీపీవో ఎం.కవిత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత,పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు గర్భిణులు,బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
కార్యక్రమంలో తహశీల్దార్ పి. రాంప్రసాద్,ఎంపీడీవో ఎం.ఎర్రయ్య,మండల విద్యాశాఖాధికారి చలపతిరావు,సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వైద్యాధికారులు ఆర్. శ్రావణ్‌కుమార్,గీత, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు నాగమణి,అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో గ్రామ పంచాయతీ వర్కర్లకు ఘన సన్మానం



**కామేపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ వర్కర్లను బుధవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్ర మంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ వర్కర్లను సన్మానించారు. స్వచ్ఛత కోసం వారు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆర్.ఉమ, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాల పనితీరుపై కేంద్ర బృందం అధ్యయనం.

**నేలకొండపల్లి సెప్టెంబర్ 30 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల విభాగాల పరిశీలన ఆర్థికాభివృద్ధి,ఉపాధి కల్పనపై 32 మంది అధికారుల ప్రశంసలు
నేలకొండపల్లిలో ఏకగవాక్ష సదుపాయ కేంద్రాల సందర్శన
నేలకొండపల్లి గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల పనితీరును అధ్యయనం చేసేందుకు కేంద్ర బృందం నేలకొండపల్లి మండల కేంద్రంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ) ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న త్రిపుర, నాగాలాండ్, మహారాష్ట్ర,అస్సాం, మిజోరం తదితర పలు రాష్ట్రాలకు చెందిన 32 మంది ఉన్నతాధికారుల బృందం ఈ పర్యటనలో పాల్గొంది.
మహిళలు తీసుకున్న రుణాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నారు, వారు నెలకొల్పిన ఉపాధి విభాగాల పనితీరు ఎలా ఉందనే విషయాలను బృంద సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.
సహస్ర గణనయంత్ర అల్లికల కేంద్రం పరిశీలన
మండల కేంద్రంలో ఏకగవాక్ష సదుపాయ (ఓఎస్ఎఫ్) నిధుల ద్వారా రూ.2 లక్షల రుణం పొంది ఏర్పాటు చేసిన 'సహస్ర గణనయంత్ర అల్లికలు మరియు మగ్గపు పనుల' కేంద్రాన్ని అధికారులు సందర్శించారు.ఈ కేంద్రం నిర్వాహకురాలు మరికంటి ఉమారాణితో అధికారులు ముఖాముఖి మాట్లాడారు. తీసుకున్న రుణం ఎంత? యంత్రాల కొనుగోలుకు ఎంత ఖర్చయింది? ప్రస్తుతం నెలకు వచ్చే ఆదాయం ఎంత? మీ ద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తోంది? వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకగవాక్ష సదుపాయ నిధుల వినియోగం వల్ల మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న తీరును చూసి బృంద సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



మండల సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష
అనంతరం స్థానిక 'మదర్ థెరిస్సా మండల సమాఖ్య' కార్యాలయంలో సమాఖ్య ప్రతినిధులు, సంఘాల సభ్యులతో కేంద్ర బృందం ప్రత్యేక సమావేశం నిర్వహించింది. మండల సమాఖ్య ద్వారా సంఘాలకు అందుతున్న రుణాలు, వాటి ద్వారా మహిళలు ఎంచుకున్న పలు రకాల ఉపాధి మార్గాలు, పొందుతున్న లబ్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.గ్రామీణ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్న తీరును అధికారులు అభినందించారు. మండలంలో ఏర్పాటు చేసిన మరికొన్ని వ్యాపార విభాగాలను కూడా వారు సందర్శించారు.
చారిత్రక కట్టడాల సందర్శన
క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కేంద్ర అధికారుల బృందం నేలకొండపల్లిలోని ప్రముఖ చారిత్రక, దైవిక ప్రాంతాలైన భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని మరియు బౌద్ధక్షేత్రాన్ని సందర్శించింది.ఇక్కడి చరిత్ర,విశిష్టతను స్థానిక అధికారులు వారికి వివరించారు.
ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ రాము,ఐకేపీ డీపీఎం శ్రీనివాస్,నేలకొండపల్లి ఏపీఎం సురేందర్‌బాబు, వ్యాపార అభివృద్ధి సేవా ప్రతినిధులు (బీడీఎస్‌పీలు) మల్లెబోయిన పుష్ప, కటికోలా లావణ్య, గ్రామ దీపికల సంఘం ప్రతినిధి రాజపుత్ర పార్వతీబాయి మరియు ఐకేపీ సిబ్బంది,మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్ పై తప్పుడు ఆరోపణలు సరికాదు..

- నిజ నిజాలు తెలుసుకోవాలి తప్పుడు ఆరోపణలు మానుకోవాలి:
- బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్...

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ఆర్ సి :**ఎన్నికల సంఘంపై నిజాలు తెలుసుకోవాలని తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు.
బుధవారం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఓటు దొంగతనంగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు.
ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, అర్హతలేని నమోదులను పరిశీలించడం వంటి చర్యలు జాబితాను ప్రక్షాళన చేసి పారదర్శకంగా రూపొందించడంలో భాగమన్నారు.
చట్టబద్ధంగా ఓటు హక్కుకు అర్హత లేని వ్యక్తుల పేర్లను గుర్తించి తొలగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తోందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.
ఓటరు జాబితా కచ్చితంగా ఉండాలని కోరడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోకుండా రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకొని ప్రజాస్వామ్య సంస్థల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.



ఈ సమావేశంలో మండల మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షరీఫుద్దీన్, కార్యదర్శులు మల్లబోయిన గోవిందరావు,బాజా రామకృష్ణ,మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, తుపాకుల సంజన, సురేపల్లి అనసూయమ్మ, మండల కార్యదర్శి ధారావత్ వీరు నాయక్,ఓబీసీ మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, ఎస్టీ మోర్చా మండల కార్యదర్శి మూడు రమేష్,మండల కార్యదర్శి ఏపూరి సత్యనారాయణ, బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీబి జీ రామ్ జీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలి






- ప్రజల భాగస్వామ్యంతో కొత్త పనులను గుర్తించాలి
- కూలీల భాగస్వామ్యం ను పెంపొందించాలి
- పథకం ద్వారా ఎల్ నినో నివారణ చర్యలు తీసుకోవాలి
- సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు పిలుపునిచ్చిన ఎంపీడీవో సోంలాల్, ఎంపీ ఓ శాస్త్రి, ఏపీవో శ్రీ రాణి

**కామేపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** వీబీ జీ రామ్ జీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీడీవో డి. సోంలాల్, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీ రాణి సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు పిలుపునిచ్చారు.కామేపల్లి రైతు వేదికలో వీబీ జీ రామ్ జీ పథకంపై బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన సమావేశంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులను ఉద్దేశించి వారు ప్రసంగించారు.ప్రజల భాగస్వామ్యంతో కొత్త పనులను గుర్తించాలని, ఆయా పనులలో కూలీల భాగస్వామ్యాన్ని పెంపొందించాలని కోరారు. పనులలో పాల్గొనేవారు జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పథకం ద్వారా ఎల్ నినో నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రణాళిక బద్ధంగా పనులను నిర్వహించాలన్నారు. ఇంకుడు గుంతలు, వివో బిల్డింగుల నిర్మాణం, పొలం బాట, డ్రైనేజీ చివరి పాయింట్ వద్ద సోక్ పీట్ల నిర్మాణం, చెరువులలో పూడిక తీత పనులు, రాళ్ల కట్టలు, గ్రేబియన్ కట్టలు, ఖండిత కందకాలు, ఊట కుంటలు, ఫారం పాండ్లు వంటి పనులను పథకం కింద చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.అందుకు సంబంధించి వారు సమావేశంలో దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పిఆర్ ఏఈ వేములపల్లి కేశవులు, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సుప్రియ, బావ్ సింగ్, భాస్కర్, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కీలక నిర్ణయం... చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు యథాతథం




చిన్న మొత్తాల పొదుపు పథకాలపై పెట్టుబడి పెట్టే వారికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో గత త్రైమాసికంలో అమలైన వడ్డీ రేట్లే మరో మూడు నెలల పాటు కొనసాగనున్నాయి. ఈ నిర్ణయంతో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై వడ్డీ రేటు 7.1 శాతం వద్ద స్థిరంగా ఉండనుంది. ఇక సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్), సుకన్య సమృద్ధి యోజన (ఎస్ఎస్‌వై) పథకాలపై అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభించనుంది. అదేవిధంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతం, కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)పై 7.5 శాతం వడ్డీ రేటు కొనసాగుతాయి. వీటితో పాటు పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై కూడా పాత వడ్డీ రేట్లే వర్తించనున్నాయి. ప్రభుత్వ సెక్యూరిటీల (+-౦వ౩ం) రాబడులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి త్రైమాసికానికోసారి ఈ వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. అయితే, దీనిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ప్రభుత్వం వద్దే ఉంటుంది. గతేడాది డిసెంబర్‌లో కొన్ని పథకాలపై వడ్డీ రేట్లను స్వల్పంగా సవరించినప్పటికీ, అప్పటి నుంచి మెజారిటీ పథకాలపై రేట్లను స్థిరంగానే కొనసాగిస్తున్నారు. ఎటువంటి రిస్క్ లేకుండా స్థిరమైన, ప్రభుత్వ హామీ కలిగిన రాబడిని ఆశించే పెట్టుబడిదారుల నుంచి ఈ చిన్న మొత్తాల పొదుపు పథకాలకు విశేష ఆదరణ లభిస్తోంది.

## ప్రణాళిక బద్ధంగా పనులను గుర్తించేందుకు సోషల్, రిసోర్స్ మ్యాప్ ల ప్రదర్శన

- కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ



**కామేపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో విబిజీ రామ్ జీ పథకం కింద ప్రణాళిక బద్ధంగా పనులను గుర్తించేందుకు బుధవారం విలేజ్, సోషల్, రిసోర్స్ మ్యాప్ లను స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ప్రదర్శించారు.
విలేజ్ మ్యాప్ ను ముగ్గు ద్వారా రూపొందించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ఆధ్వర్యంలో గ్రామ కంఠం, గ్రామం మ్యాప్ ఎలా ఉంటుందో ప్రజలకు ప్రత్యక్షంగా వివరించి, అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు సెక్రటరీ విజయ,ఫీల్డ్ అసిస్టెంట్ మూతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల వీరన్న



**కామేపల్లి, సెప్టెంబర్ 30 మీ వార్త ప్రతినిధి :** నూతన వధూవరులను అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు రాయల వీరన్న బుధవారం ఆశీర్వదించారు. వైరా శాంతినగర్ పరుచూరి గార్డెన్ లో జరిగిన బల్లెపల్లి జయ నగర్ కాలనీకి చెందిన మల్లెల కోటేశ్వరరావు -రాధా దంపతుల కుమారుడు వెంకటేష్ (శ్యామ్ సన్), కొనిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన రాయల సుధాకర్ రావు (సిద్దు) అనసూయ దంపతుల ఏకైక కుమార్తె శివాని (కేజియా) వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులను వీరన్న ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుధాకర్,రాయల రామకృష్ణ,సంజీవ,రాయల కోటేశ్వరరావు,చల్లా రవి, వైరా మున్సిపాలిటీ కార్పొరేషన్ చైర్మన్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల పాటు ఏకశిలా హాస్పిటల్ లో ఉచిత ఓపీ.. ప్రజలకు ఉచిత సీపీఆర్ శిక్షణ



**భారతీయ వెలుగు, హనుమకొండ, సెప్టెంబర్ 30:**యువతలోనూ గుండెపోటు ఘటనలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఏకాశిల ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆస్పత్రి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు, ఉచిత సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. రమేష్, మెడికల్ డైరెక్టర్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ అసిఫ్ ఇక్బాల్ ఎస్కే, జనరల్ మేనేజర్ శ్రీదేవి మాట్లాడారు.గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు, సకాలంలో వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నిపుణులైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. గుండెపోటు సమయంలో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని డాక్టర్ అసిఫ్ ఇక్బాల్ తెలిపారు. ఇందుకోసం యువత, విద్యార్థులు, వాలంటీర్లు, సాధారణ పౌరులకు ఆస్పత్రిలో ఉచిత సీపీఆర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.ఆసక్తి ఉన్నవారు ఆస్పత్రిలో పేర్లు నమోదు చేసుకుని నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో శిక్షణ పొందవచ్చన్నారు. ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని గుండె ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏకశిలా హాస్పిటల్ యజమాన్యం సూచించారు.

## డీమార్ట్ సమీప జెఎస్ బేకరీలోనాణ్యత డొల్ల.. బూజు పట్టిన క్రీమ్ రోల్ వెలుగులోకి నాణ్యత లేని ఆహారంపై నిఘా ఏది?.. ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుపై ఆగ్రహం



**భారతీయ వెలుగు సూర్యాపేట జిల్లా ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీమార్ట్ సమీపంలో ఉన్న జెఎస్ బేకరీలో నాణ్యత లోపం వెలుగులోకి వచ్చింది. బేకరీలో కొనుగోలు చేసిన క్రీమ్ రోల్ బూజు పట్టి పాడై ఉండటంతో వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. వినియోగదారుడు భూపతి నగేష్ తన గర్భిణీ భార్య కోసం ఎగ్ పఫ్‌తో పాటు క్రీమ్ రోల్‌ను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లాడు. క్రీమ్ రోల్ ను తింటూ ఉండగా బూజు పట్టి పాడైపోయినట్లు గుర్తించాడు. దీంతో వెంటనే బేకరీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సరైన సమాధానం ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెప్పారని తన భార్య గర్భిణీ కావడంతో ఏదైనా జరిగితే పరిస్థితి ఏంటని నగేష్ ఆవేదన వ్యక్తం చేశాడు .నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. బేకరీలో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యత, తయారీ మరియు నిల్వ విధానాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడేలా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఒకేసారి మూడు ఓటీటీల్లోకి 'అమీర్ లోగ్'




టాలీవుడ్‌లో సరికొత్త ప్రయోగాలతో వస్తున్న చిన్న చిత్రాలు ఓటీటీ ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తున్నాయి. పెద్దగా అంచనాలు లేకుండా, పూర్తిగా నూతన నటీనటులతో తెరకెక్కిన విభిన్నమైన కామెడీ డ్రామా సినిమా 'అమీర్ లోగ్'. రమణా రెడ్డి సోమ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం గత నెల 21వ తేదీన థియేటర్లలోకి వచ్చి నిశ్శబ్దంగా ప్రేక్షకులను పలకరించింది. అయితే ఆ సమయంలో సరైన ప్రమోషన్స్ లేకపోవడం, అదే సమయంలో రవితేజ 'ఇరుముడి' సినిమా ప్రభావం గట్టిగా ఉండటంతో ఈ చిత్రం థియేట్రికల్ రన్‌లో పెద్దగా బజ్ సృష్టించలేకపోయింది. చాలామంది ప్రేక్షకులకు ఈ సినిమా థియేటర్లలో రిలీజైన సంగతి కూడా తెలియదు. అయితే, ఈ చిన్న సినిమా ఇప్పుడు ఏకకాలంగా మూడు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలోకి అడుగుపెట్టి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం ఈ చిత్రం 'ఆహా', 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'సన్ నెక్స్ట్' ఓటీటీలలో స్ట్రీమింగ్‌కు అందుబాటులో ఉంది. కథ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లోని ఓ అందమైన బస్తీ నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. జీవితంపై ఎలాంటి పెద్ద లక్ష్యాలు లేకుండా, జులాయిగా తిరిగే ముగ్గురు ప్రాణ స్నేహితులు శ్రీను (వీజ హరి), ఫరూక్ (మనోజ్), మల్లేశ్ (శశిధర్) కథే ఈ చిత్రానికి ప్రధాన కేంద్రం. ఏ పనీ చేయకుండా తిరుగుతూ, తాగుతూ కాలం వెళ్లదీస్తున్న వీరికి, అదే బస్తీకి చెందిన నజీర్ (సాయియోగి)తో క్రికెట్ విషయంలో తీవ్రమైన గొడవ జరుగుతుంది.



## 13 ఏండ్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన రాజ్‌కుమార్ రావు మాస్టర్ పీస్ 'షాహిద్'..

బాలీవుడ్ ప్రముఖ నటుడు రాజ్‌కుమార్ రావు కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన 'షాహిద్' సినిమా ఎట్టకేలకు డిజిటల్ స్క్రీన్‌పై సందడి చేయడానికి సిద్ధమైంది. దర్శకుడు హన్సల్ మెహతా తెరకెక్కించిన ఈ బయోగ్రాఫికల్ డ్రామా చిత్రం, థియేటర్లలో విడుదలైన సుమారు 13 సంవత్సరాల తర్వాత ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. ప్రస్తుతం ఈ చిత్రం హిందీ భాషలో స్ట్రీమింగ్ అవుతుంది. మానవ హక్కుల కోసం పోరాడిన ప్రముఖ న్యాయవాది షాహిద్ అజ్మీ నిజ జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముంబైలో ఉగ్రవాద ఆరోపణలు ఎదుర్కొంటూ తప్పుడు కేసుల్లో ఇరుక్కున్న నిరుపేదలకు, అమాయకులకు అండగా నిలిచి షాహిద్ చేసిన న్యాయపోరాటం సినిమా ప్రధాన కథాంశంగా సాగుతుంది. సమాజంలో చట్టపరమైన అన్యాయాలను ఎత్తిచూపుతూ సాగిన ఈ కథ ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. సమాజం కోసం పోరాడుతూ 2010లో షాహిద్ అజ్మీ దారుణ హత్యకు గురయ్యారు. ఆయన జీవితంలోని కీలక ఘట్టాలను దర్శకుడు హన్సల్ మెహతా ఎంతో సహజంగా, హృదయానికి హత్తుకునేలా తెరకెక్కించారు. ఈ చిత్రంలో తన అద్భుతమైన నటనతో రాజ్‌కుమార్ రావు ప్రాణం పోశారు. సినిమా విడుదలైన సమయంలోనే విమర్శకుల నుంచి ప్రశంసలు అందుకోవడంతో పాటు పలు పురస్కారాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా ఈ చిత్రానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు దక్కాయి. దర్శకుడు హన్సల్ మెహతా 'ఉత్తమ దర్శకుడిగా', హీరో రాజ్‌కుమార్ రావు 'ఉత్తమ నటుడిగా' జాతీయ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇన్నేళ్ల తర్వాత ఓటీటీ బాట పట్టిన ఈ క్లాసిక్ చిత్రాన్ని ఇంటెన్స్ డ్రామాలు ఇష్టపడే ప్రేక్షకులు తప్పకుండా చూడాలని సినీ విశ్లేషకులు సూచిస్తున్నారు.













## ఈ వారం థియేటర్లలో సినిమాల జాతర.. ఏకంగా 10 చిత్రాలు విడుదల

సాధారణంగా ప్రతి వారం రెండు, మూడు సినిమాలు థియేటర్లలోకి రావడం సహజం. కొన్ని వారాల్లో నాలుగైదు చిత్రాలు విడుదలైనా అది పెద్ద విషయంగా అనిపించదు. కానీ ఈసారి మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. అక్టోబర్ 1, 2 తేదీల్లో కలిపి దాదాపు పది సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఇన్ని చిత్రాలు విడుదలవుతున్నప్పటికీ.. వాటిలో చాలా సినిమాల గురించి ప్రేక్షకులకు పెద్దగా తెలియకపోవడం గమనార్హం. ప్రమోషన్ల విషయంలోనూ పలువురు హీరోలు, చిత్రబృందాలు వెనుకబడినట్టే కనిపిస్తున్నాయి.

### అక్టోబర్ 1న 'సంచారి'

మలయాళ స్టార్ నివిన్ పౌలి, తమిళ నటుడు సూరి కలిసి నటించిన చిత్రం 'సంచారి'. మలయాళంలో రూపొందిన ఈ సినిమాను తెలుగులో డబ్బింగ్ చేసి అక్టోబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకు మాత్రం ఇప్పటివరకు పెద్దగా ప్రమోషన్స్ కనిపించలేదు.

### 'సబ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్'కు ప్రచారం కరువు

ఆది సాయికుమార్ ఇటీవల 'శంబాలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకుని ఫామ్‌లోకి వచ్చారు. ఆయన హీరోగా నటించిన 'సబ్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్' అక్టోబర్ 2న విడుదల కానుంది. అయితే సినిమా రిలీజ్‌కు సమయం దగ్గరపడుతున్నా.. పెద్దగా ప్రచారం జరగడం లేదు. దీంతో ఈ సినిమా విడుదలవుతున్న విషయం చాలామంది ప్రేక్షకులకు తెలియని పరిస్థితి నెలకొంది.

### సందీప్ కిషన్ 'సిగ్మా'పై కొంత ఆసక్తి

సందీప్ కిషన్ హీరోగా నటించిన 'సిగ్మా' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కుమారుడు దర్శకత్వం వహించిన చిత్రంగా ఈ సినిమాపై కొంత ఆసక్తి ఏర్పడింది. తమిళంతో పాటు తెలుగులోనూ ఒకేసారి విడుదల చేస్తున్నారు. మిగతా చిత్రాలతో పోలిస్తే ఈ సినిమాకు కొంత బజ్ కనిపిస్తోంది.

### ఎన్టీఆర్ రాకతో 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'కు హైప్

ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో నటించిన 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ చిత్రానికి రాజమౌళి తనయుడు ఎస్.ఎస్. కార్తికేయ నిర్మాతగా వ్యవహరించారు. విడుదలకు ముందు ఈ సినిమాపై పెద్దగా చర్చ లేకపోయినా.. హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు జూనియర్ ఎన్టీఆర్ హాజరు కావడంతో ఒక్కసారిగా సినిమాపై ఆసక్తి పెరిగింది.

### 'తత్త్వం'తో దినేష్ తేజ్

దినేష్ తేజ్, దశ్విక జంటగా నటించిన థ్రిల్లర్ చిత్రం 'తత్త్వం' కూడా అక్టోబర్ 2న విడుదలవుతోంది. సినిమాపై ఇప్పటివరకు భారీ అంచనాలు లేకపోయినా.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మాత్రం మంచి స్పందన వచ్చింది. థ్రిల్లర్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రం థియేటర్లలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

### 'తెల్లకాగితం'కు వివాదమే ప్రచారంగా మారిందా?

'కోర్ట్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న హర్ష్ రోషన్, కొత్త నటి నక్షత్ర జంటగా నటించిన చిత్రం 'తెల్లకాగితం'. ఇంటర్ విద్యార్థుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా కూడా అక్టోబర్ 2నే విడుదల కానుంది. సినిమాలోని పాటలకు కొంత స్పందన వచ్చినప్పటికీ.. సినిమాకు ఆశించిన స్థాయిలో బజ్ రాలేదు. ఈ క్రమంలో చిత్రానికి సంబంధించిన ఓ రొమాంటిక్ సన్నివేశం బయటకు రావడం చర్చకు దారితీసింది.

### కీర్తి సురేష్ 'డోరతీ'

కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన తమిళ చిత్రం 'డోరతీ' కూడా ఈ వారం తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎల్‌జీబీటీక్యూ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమా తమిళనాడులో విడుదల సమయంలో వివాదాలను ఎదుర్కొంది. ఇప్పుడు తెలుగులో విడుదలవుతున్నప్పటికీ.. ఇక్కడ పెద్దగా ప్రమోషన్స్ లేకపోవడం సినిమాపై ఆసక్తిని పరిమితం చేస్తోంది.

### 'అనకాపల్లి' మరోసారి రిలీజ్

సంధ్య, విక్రమ్ సహిదేవ్ జంటగా నటించిన 'అనకాపల్లి' సినిమా కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. త్రినాథ్ రావు నక్కిన నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా గతంలో విడుదల కావాల్సి ఉండగా.. చివరి నిమిషంలో కేవలం అనకాపల్లిలో మాత్రమే ప్రదర్శించి, ఇతర ప్రాంతాల్లో విడుదలను నిలిపివేశారు. ఇప్పుడు మరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు.

### కన్నడ హిట్ 'ప్రేమనే ఊరిలో'

కన్నడలో విజయం సాధించిన 'ప్రేమనే ఊరిలో' సినిమాను కూడా తెలుగులోకి తీసుకొచ్చి అక్టోబర్ 2న విడుదల చేస్తున్నారు. అయితే కన్నడలో సక్సెస్ అయినప్పటికీ.. తెలుగు వెర్షన్‌కు మాత్రం ఇప్పటివరకు పెద్దగా ప్రచారం దక్కలేదు.

### తెలుగు డబ్బింగ్ లేకపోయినా 'దృశ్యం: ది కన్ఫ్యూజన్'

అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన హిందీ చిత్రం 'దృశ్యం: ది కన్ఫ్యూజన్' కూడా అక్టోబర్ 2న విడుదల కానుంది. తెలుగు డబ్బింగ్ వెర్షన్ లేకపోయినా తెలుగు రాష్ట్రాల్లో హిందీ వెర్షన్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు ఇతర చిత్రాలతో పోలిస్తే ఇప్పటికే ఉన్న ఫ్రాంచైజీ కారణంగా ప్రేక్షకుల్లో కొంత పరిచయం ఉంది.

### ఇన్ని సినిమాల్లో ఎన్ని నిలుస్తాయో?

మొత్తంగా అక్టోబర్ 1, 2 తేదీల్లో దాదాపు పది సినిమాలు థియేటర్లలోకి వస్తున్నాయి. పెద్ద హీరోల సినిమాలు లేని ఈ వారంలో.. కొన్ని చిత్రాలకు మాత్రమే చెప్పుకోదగ్గ బజ్ కనిపిస్తోంది. మరికొన్ని సినిమాలు కనీస ప్రచారం లేకుండానే ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే సినిమా బాగుంటే ప్రచారంతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరించే అవకాశమూ ఉంటుంది. అందుకే ఈ పది చిత్రాల్లో ఏ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందో, బాక్సాఫీస్ వద్ద ఏ చిత్రం నిలబడుతుందో చూడాలి.